# గుండెల్లో ఉండాలీ కులాసా

## శ్రీమతి సరస్వతి భట్టార్ గారి సౌజన్యంతో

**రచన : శ్రీ  దేవులపల్లి కృష్ణశాస్త్రి**

**పాడినవారు కె.బి.కె మోహన్ రాజు**

*గుండెల్లో ఉండాలీ కులాసా*

*నిండాలీ మనసులో దిలాసా*

*హైలెస్సా అంటూ నావ అలల మీద వదలాలీ*

*ఒలెస్సా అంటూ నావ గాలి దారి కదలాలీ*

*గుండెల్లో ఉండాలీ కులాసా*

*గాలికి కోపం రానీ*

*కడలికి వెఱ్ఱెత్తనీ (2)*

*గాలి కడలి యేకమై*

*బయలంతా నిండనీ (2)*

*గాలి జాలు పట్టేదీ*

*కడలి నణగదొక్కేదీ(2)*

*కనపడని సొరంగొకడే (2)*

*గుండెల్లో ఉండాలీ కులాసా*

చీకట్లో వెన్నెల్లూ

చిలికేదెవరూ

నీళ్ళల్లో దారులు

నిలిపే దెవరూ (2)

అసలు పడవ నడిపేదీ

అవలి ఒడ్డు చేర్చేదీ (2)

అగపడని సారంగొకడే (2)

గుండెల్లో ఉండాలీ కులాసా

ఉండాలీ మనసులో దిలాసా

హైలెస్సా అంటు నావ అలల మీద వదలాలీ

ఓలెస్సా అంటు నావ గాలి దారి కదలాలీ

గుండెల్లో ఉండాలీ కులాసా